
జి.మాడుగులలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు


నెల్లిపూడిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, నేతలు


పెదబయలులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పాల్గుణ, నేతలు


డుంబ్రిగుడలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


పొల్లూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు, గ్రామస్తులు


అనంతగిరిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, నేతలు

మహానేతకు ఘన నివాళి

- వైఎస్సార్ వర్ధంతికి తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు
- వాడవాడలా సేవా కార్యక్రమాలు

జి.మాడుగుల: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా సోమవారం జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహానేత వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో శాశ్వత చిరునామాగా చెరగని ముద్రగా వైఎస్సార్ నిలిచి ఉన్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత రాజశేఖర్‌రెడ్డిదేన్నారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడని కొనియాడారు.

జనం గుండెల్లో నిలిచిన దేవుడు వైఎస్సార్:

డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెలుగు రాష్ట్రాలకు అందించిన సేవలు చిరస్మరణీమని, సంక్షేమప్రదాతగా నిలిచారని పాడేరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు తెలిపారు. మండల కేంద్రంలో గల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ జన హృదయనేత అపర భగీరథుడు వైఎస్సార్ అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయన్నారు. రైతులకు జలయజ్ఞం, ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, 108, 104 సేవలు, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం తదితర అనేక సంక్షేమ ఫలాలు అందించిన మహనీయుడని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు, సర్పంచ్‌లు కిముడు రాంబాబు, బాలన్న, మధు, ఎంపీటీసీ సభ్యులు విజయకుమారి, సన్యాసిదొర, చిట్టిబాబు, అచ్చిబాబు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, పాడేరు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మణ్, నాయకులు పండన్న, రామకృష్ణ, మన్మధరావు, నీలమ్మ, వరలక్ష్మి, బాలయ్యపడాల్, భాస్కరరావు, బాలన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండలంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు, ఎంపీపీ, బాకా ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, వైస్ ఎంపీపీలు ఆనంద్, లలిత, సర్పంచ్‌లు నాగేశ్వరావు, హరి, నాయకులు రేగం చాణిక్య, శ్రీరాములు, సింహాచలం, గణపతి పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడ శామ్యూల్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ కొండలరావు, సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ, ఎంపీటీసీ సభ్యురాలు సుశీల, నాయకులు పాల్గొన్నారు.

అనంతగిరి(అరకులోయ రూరల్): మండలంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు స్వామి, ఎంపీపీ శెట్టి నీలవేణి, నేతలు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రమేష్, సర్పంచ్‌లు నరసింగరావు, గంగాధర్, బాబూరావు, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మీ, నాయకులు మూర్తి, రామ్మూర్తి, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.


పాడేరు జిల్లా ఆస్పత్రిలో రోగులకు పాలు,రొట్టె అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు


అరకు ఏరియా ఆస్పత్రిలో చిన్నారుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటున్న అరకు ఎంపీ తనూజరాణి


సీలేరులో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


ముంచంగిపుట్టులో వైఎస్సార్ విగ్రహానికి వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ సీతమ్మ తదితరులు


రంపచోడవరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, నేతలు


కూనవరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


రాజవొమ్మంగిలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు

పెదబయలు: మండలంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కూడ బొంజుబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ కొర్రా రాజుబాబు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాతారి సురేష్‌కుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, సర్పంచ్ కృష్ణారావు, నాయకులు సూర్యనారాయణ, సూరయ్య, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ బాలయ్యపడాల్, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు దురియా పుష్పలత, రాష్ట్ర ఎస్టీ సెల్ అరకు పార్లమెంట్ కన్వీనర్ గణబాబు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోయినకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుందరి రామకృష్ణ, సర్పంచ్ సుభద్ర, కో–ఆప్షన్ సభ్యుడు దావీద్, నాయకులు మజీద్, అరుణ్, గిరి తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: సీలేరులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దుర్జో, ఎంపీటీసీ సభ్యుడు సాంబమూర్తి, నాయకులు గణేష్, బుజ్జి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, మండల పార్టీ జల్లి బాబులు, వైస్ ఎంపీపీ వెంకటరమణ, నాయకులు నాగమణి, రాజులమ్మ, సత్యనారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మునిసిలినాయుడు, సర్పంచ్‌లు రాజకుమారి, రాజుబాబు, కన్నబాబు,సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు లోకుల సోమాగాంధీ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జనం గుండెల్లో దేవుడిగా చిరస్థాయిగా నిలిచారని, ఆయన ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని రంపచోడరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన మహానీయుడని కొనియాడారు. రంపచోడవరంలోని అంబేడ్కర్ సెంటర్‌లో మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, సర్పంచ్ బొజ్జయ్య, ఎంపీటీసీ ఉలవల లక్ష్మి, నాయకులు రామన్నదొర, కన్నబాబు , రూతూ, సుదీర్ పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ ఆశయసాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీ రత్నం, వైస్ ఎంపీపీలు రామ తులసి, గంగాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు కనకలక్ష్మి, నాయకులు ప్రభాకర్, వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, సర్పంచులు రమణమ్మ , మరిడమ్మ, పార్వతి, శివ దొర, భూదేవి, ఏసు, సిద్ధార్ధదొర, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ సార్ల లలిత కుమారి, కో–ఆప్షన్ సభ్యుడు ధర్మరాజు, నాయకులు అనిల్ ప్రసాద్ (బాబీ), గంగరాజు, చంటి తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ వాసు, సర్పంచ్‌లు ఇంగిలపు బేబి, సీతాలక్ష్మి, ఆదినారాయణ, నాయకులు సీతయ్య, సంతోష్, రమేష్ పాల్గొన్నారు.

కూనవరం: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, నాయకులు ఆవుల మరియాదాస్, సర్పంచ్‌లు అభిరామ్, పార్వతి, నిరోషా, లక్ష్మి, నాయకులు గంగాధర్, వెంకట రామారావు,కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, నాయకులు శాంతకుమారి, రవి, సురేష్ పాల్గొన్నారు.

చింతూరు: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సవలం అమల, సర్పంచ్‌లు కారం కన్నారావు, ముచ్చిక నాగార్జున, నాయకులు అక్బర్‌అలీ, కృష్ణ, విజయ్‌రెడ్డి, నాగరాజు, సాయిబాబు, ఖాజా, నాగేశ్వరరావు, మహేష్ పాల్గొన్నారు.

వీఆర్ పురంలో: మండలంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పిట్టా రామారావు, పార్టీ మండల కన్వీనర్ సత్తిబాబు, సత్యనారాయణ, బాలు, గౌతమ్, రాము, జయరాజు, బాలరాజు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, జెడ్పీటీసీ మద్దాల వీర్రాజు, సొసైటీ అధ్యక్షులు రాజేశ్వరరావు, సర్పంచ్ చిట్టమ్మ తదితరు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, వైస్ ఎంపీపీలు విశ్వమ్మ, జోగిరెడ్డి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, సర్పంచ్‌లు చిన్నమ్ములు, నూకరాజు, నాయకులు కనకరాజు, రమేష్, బాబూరావు పాల్గొన్నారు.

దేవీపట్నం: మండలంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గారపాటి మురళీ, సర్పంచ్ కృష్ణబాబు, సత్యనారాయణ, రవి, బందారు , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం: వై రామవరం మండలం డొంకరాయి, మోతుగూడెం, పొల్లూరులో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచ్ సీత , నాయకులు రమాదేవి, మాదిరెడ్డి, లింగమ్మ, త్రిమూర్తులు, రాజా, డేవిడ్ శ్రీను పాల్గొన్నారు.


గూడెంకొత్తవీధిలో మహానేత విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


చింతపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసిన నాయకులు



మారేడుమిల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


అడ్డతీగలలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


చింతూరులో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు


కొయ్యూరులో నివాళులర్పిస్తున్న నేతలు


ఇందుకూరుపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


హుకుంపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


నందిగామలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు, గ్రామస్తులు


చవిటిదిబ్బలులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు, గ్రామస్తులు


వీఆర్ పురంలో ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు ఇస్తున్న నాయకులు

నీట మునిగిన పంటల పరిశీలన

రాజవొమ్మంగి: తుపాను ప్రభావంతో భారీ వర్షాలకు మండలంలోని చెరకుంపాలెం, జడ్డంగి పరిసరాల్లో కొక్కెరగెడ్డ వాగు పొంగడంతో వరి పొలాలు వరద ముంపునకు గురైన వార్త సోమవారం 'సాక్షి'లో ప్రచురితమైంది. దీనిపై వ్యవసాధి అధికారులు స్పందించారు. అడ్డతీగల సబ్ డివిజన్‌కు చెందిన వ్యవసాయాధికారి (టెక్నికల్) పీ. చక్రధర్ మండలంలోని జడ్డంగి పరిసర ప్రాంతాల్లో ముంపునకు గురైన వరి పొలాలను సోమవారం పరిశీలించారు. 56 ఎకరాలు వరద నీటిలో ఉన్నట్టు ఆయన గుర్తించారు. వీఏఏ ప్రవీణ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.


జడ్డంగిలో వరద నీట మునిగిన వరి పొలాలను పరిశీలిస్తున్న ఏవో చక్రధర్

సాక్షి ఎఫెక్ట్..

కల్వర్టు గొయ్యి పూడ్చివేత

ఎటపాక: ప్రమాదభరితంగా జాతీయ రహదారిపై ఉన్న కల్వర్టు గొయ్యిని మట్టితో నింపారు. రహదారి విస్తరణ పనుల్లో భాగంగా లక్ష్మీపురం సెల్‌టవర్ సమీపంలో కల్వర్టు నిర్మాణం చేపట్టారు. అయితే రహదారి సగభాగం పట్టితో నింపకుండా వదిలివేయడంతో ఈ రహదారి ప్రమాదభరితంగా మారింది. దీనిపై 'ప్రమాదభరితంగా జాతీయ రహదారి' అనే శీర్షికతో ఈనెల 1వ తేదీన 'సాక్షి'లో ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు, కాంట్రాక్టరు సోమవారం కల్వర్టు నిర్మాణ ప్రాంతంలో ఉన్న గొయ్యిని మట్టితో పూడ్చారు. దీంతో వాహనచోదకులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కరించిన 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.


దెబ్బతిన్న కల్వర్టు గొయ్యిని మట్టితో పూడ్చిన దృశ్యం

ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టడమే లక్ష్యం

పాడేరు : కూటమీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీను అధికారంలోకి వచ్చాక తుంగలోకి తొక్కిందని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే కార్యకర్తలు లక్ష్యంగా పని చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరావు ఆదేశాల మేరకు సోమవారం అయన క్యాంపు కార్యాలయంలో నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. కూటమీ ప్రభుత్వం హయంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులపై రోజు,రోజుకు దాడులు హెచ్చమీరుతోందన్నారు. గిరిజన సంక్షేమం, అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ్లన్నదొర, పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు, ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, నాయకులు కోటిబాబు నాయుడు, రాంబాబు, ఎంపీటీసీలు నర్సింహమూర్తి, రామకష్ణపాత్రుడు, సత్యనారాయణ, సర్పంచ్‌లు రాంబాబు, నీలకంఠం, లక్ష్మణరావు,లింగమూర్తి, నరేష్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

గంగవరం: నెల్లిపూడి వాగు, జువ్వమ్మ కాలువ, బురద కాలువలను గంగవరం తహసీల్దార్ చిన్నం శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. నెల్లిపూడి వాగు వద్ద ప్రస్తుతానికి కాలువ ప్రహవం తక్కువగానే ఉందని సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు.

చింతూరు: వరద పెరిగే అవకాశమున్నందున రానున్న మూడు రోజుల పాటు గోదావరి, శబరి నదుల పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీఆర్ పురం తహసీల్దార్ సుబ్బారావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి ఐదో తేదీ వరకు భద్రాచలం వద్ద గోదావరికి 42 అడుగుల నీటిమట్టం వచ్చే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. నదీ పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఆయన సూచించారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

అరకులోయ రూరల్: మండలంలోని మాడగడ పీహెచ్‌సీలో డాక్టర్ అప్పారావు ఆధ్వర్యంలో 100 మందికి కంటి వైద్య పరీక్షలు సోమవారం నిర్వహించారు. మాడగడ పీహెచ్‌సీ హెల్త్ హెడ్యుకేటర్ మజ్జి భద్రయ్య మాట్లాడుతూ శిబిరంలో 21 మందికి శస్త్రచికిత్సల కోసం విశాఖలోని తగరపువలస ఎన్ఆర్ఐ ఆస్పత్రికి తరలించినట్టు చెప్పారు. అప్పారావు, కుమార్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని బడదనాంపల్లిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన శిబిరంలో డాక్టర్ సుష్మ ఆధ్వర్యంలో 82 మందికి వైద్య పరీక్షలు చేశారు. మందులు అందజేశారు. సీహెచ్‌ఓ పంపత్, హెచ్‌వీ రమాబాయి, 104 డీఈఓ శ్రీనివాస్, ఏఎన్ఎం బాలమ్మ, ఆశ సత్యవతి పాల్గొన్నారు.

జ్వరంతో వ్యక్తి మృతి

గూడెంకొత్తవీధి: మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కాకురు శ్రీనుబాబు(27) సోమవారం తీవ్రమైన జ్వరం కడుపునొప్పితో బాధపడుతూ మృతి చెందారు.

మెనూ అమలు చేయాలి

అరకులోయటౌన్: ఏటీడబ్ల్యూవో కార్యలయంలో హస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, డిప్యూటీ వార్డెన్‌లతో ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు సోమవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వసతి గృహల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వేడిగా భోజనాలు పెట్టాలని, మిగిలిపోయిన భోజనాలు రాత్రి పూట పెట్టవద్దని ఆదేశించారు. అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లోని వసతి గృహాల నిర్వాహకులు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

జి.మాడుగుల: నుర్మతి పంచాయతీ కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, నుర్మతి అవుట్‌పోస్టు పోలీసుస్టేషన్‌లలో వైస్ సర్పంచ్ కె.వరలక్ష్మి సోమవారం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటాలన్నారు.

గంగవరం: మండల కేంద్రంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ చిన్నం శ్రీనివాసరావు, ఎంపీడీవో బి.శ్రీనివాసులు, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ కరుణాకర్, సర్పంచ్ కలముల అక్కమ్మ తదితరులు రహదారికి ఇరువైపులా మొక్కలను నాటారు.

వడ్డీ లేని రుణాల కోసం వినతి

రంపచోడవరం: ఏజెన్సీలో జాఫ్రా, జీడిమామిడి తోటలు సాగు చేసుకునే గిరిజన రైతులకు ఐటీడీఏ ద్వారా వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకెఎంఎస్) డివిజన్ కార్యదర్శి లచ్చిరెడ్డి కోరారు. గిరిజన రైతులకు ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలంకు వినతిపత్రాన్ని అందజేశారు.

సమస్యలపై పీవోకు వినతి

రంపచోడవరం: రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో 2001 నుంచి 2011 వరకు పనిచేస్తున్న సుమారు 77 మంది ఆన్‌ట్రైన్ ఉపాధ్యాయుల కు నేషనల్ ఇంక్రిమెంట్స్ ఇప్పించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వై.విల్సన్‌బాబు కోరారు. ఐటీడీఏ పీవో కట్టా సింహాచలంను సోమవారం వారు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పీవో సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. పీవోను కలిసిన వారిలో ఆదిరెడ్డి, సూరిబాబు, సనాతనబాబు, వెంగళరావులు తదితరులున్నారు.

గ్రామాల్లో సేవా కార్యక్రమాలు


రంపచోడరంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శిరీష

సాక్షి, నెట్‌వర్క్: డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పలు ప్రాంతాల్లో పేదలకు చీరలు, విద్యార్థులకు పుస్తకాలు సోమవారం పంపిణీ చేశారు. పలుచోట్ల రక్తదాన శిబిరాలు, అన్నసమారాధన కార్యక్రమాలు జరిగాయి.జనసేన నాయకులు, టీడీపీ, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.